వనితాలోకం :

కలిసిరాని కన్నీరు

మందరపు పద్మ, లలిత

ఆమె నెవ్వరూ అందగత్తెగా పరిగణించరు. చంపకు చారడేసికళ్లూ, కొన దేలినగడ్డం, కోటేరేసిన ముక్కు, ముత్యాల్లాంటి పలువరుసా, నవ్వినప్పుడు సొట్టలు పడే బుగ్గలు ఆమెలో అమరినంత అందంగా అందగత్తె లనిపించుకునేవారిలో కూడా అమరివుండవు. అయితేనేం? ఆమెది నల్లని ఛాయ. మిసమిసలాడే పసిమిఛాయ ఆమెకు కరువయింది. అందుకే ఆమె నెవరూ రూపసిగా లెక్కించరు. పై పెచ్చు కురూపి అనడానికికూడా వెనుదీయరు.

ఆమె అందంగా అలంకరించుకుని అద్దం ముందు నిలబడింది. ఒక్క నిట్టూర్పు విడిచి కుర్చీలో కూలబడి ఏవేవో ఆలోచనల్లో మునిగిపోయింది –

తనను పెళ్ళిచూపులు చూడటానికి వస్తున్నారు! తన కిదేమీ మొదటిసారి కాదూ, క్రొత్తా కాదు! తనకీ 'చూపులు' అలవాటే! ఎంతమందో వస్తూండడం, పోతూండడం మామూలే!

ఎన్నో సంబంధాలు వస్తున్నాయి, పోతున్నాయి. తను ప్రతిసారీ వాళ్ళముందు తల వంచుకుని కూర్చోవటం, వాళ్లు తనని నఖశిఖపర్యంతం పరీక్ష చేసిపోవటం - పోవటమే కాని మళ్ళీ వెనక్కి తిరిగి చూసిన వాళ్లే లేరు మధ్యవర్తులద్వారానో, ఉత్తరాల ద్వారానో 'అమ్మాయి నచ్చలేదం'టూ అసలు విషయం' తేల్చి పారేసేసరికి తన మనస్సు ఎంత చిన్నబోయేది! తనకూ 'అభిమానం' అంటూ ఒకటి వుంది. తన అందచందాలన్నీ నలుగురిముందూ ప్రదర్శించి వాళ్ళపరీక్షకి నిలబెట్టటం అభిమానంవున్న ఆడదాని కెంత తలవంపు! కాని.. ... ప్రతి ఆడదానికీ ఈ తలవంపులు తప్పవు! అభిమానమనేది ఆడదానికి వుండటమే తప్పేమో! అందులోనూ తన బ్రతుకు మరీ అధ్వాన్నం. తను రూపసీ కాదు, తన తండ్రి ధనవంతుడూ కాడు. ఈ రెంటిలో ఏదివున్నా తన అభిమానం యిన్నిసార్లు దెబ్బతినకపోను!

ఒకసారి తనను చూడటానికి వరుడు, వరుడి తల్లిదండ్రులు, మరికొంతమందినీ వెంటేసుకొచ్చారు. తనను చూసుకోవటమైన తర్వాత తను తన గదిలోకి వచ్చి కూర్చుంది.

ప్రక్కింటి శారదమ్మ పెళ్ళికొడుకు తల్లినడిగింది "అమ్మాయి నచ్చిందా? మీకు?" అని.

దాని కావిడ "ఆ! నచ్చడాని కేముంది? కోడలు నలుపైతే గోత్రమంతా నలుపౌతుందంటారు. ఇంతకూ మా అబ్బాయికి తెల్లటమ్మాయినే చేసుకోవాలనుంది. ఎంత అందగత్తెను చూపించినా, 'నాకు నచ్చలేదు' పొమ్మంటాడు ఇంతకీ వాడి కెక్కడ రాసి పెట్టివుందో" అంటూ కుండ బ్రద్దలు కొట్టినట్లు చెప్పేసి అవతలికి దకదకా నడిచింది మిగతా వారితో.

తన హృదయం గాయపడింది. ఏదో తప్పు చేసినదానిలా అందరి ముఖాలు చూడటానికే జంకిపోయింది. ఏం చేసిందని తనకీ శిక్ష?

ఇంకోసారి ఎవరో చూడటానికొచ్చారు. పెళ్ళికొడుకు తండ్రి "అమ్మాయికి సంగీతం వచ్చా?" అనడిగాడు.

"ఏం, సంగీతంలేండి! మే మేమీ చెప్పించలేదు ఏదో చిన్నప్పుడు బడిలో చెప్పిన సంగీతమే" అని తండ్రి చెప్పేసరికి ఆయన పెదాలు చప్పరించాడు.

కాస్సేపయాక "పోనీ, హిందీ యేమైనా వచ్చా' అని ప్రశ్నించాడు.

నాన్న "లేద"ని తలూపాడు. ఇలానే ఆయన ప్రతీదీ "వచ్చా? రాదా?" అనడగడం, నాన్న "లేద"ని తలూపడం. "ఇదైనా చెప్పించక పోయారూ? అదైనా నేర్పించకపోయారూ?" అంటూ ఆయన యక్షప్రశ్నలు వేసేసరికి నాన్నకు వళ్లు మండి "ఏదో స్కూల్ ఫైనల్ వరకు చదువు తప్ప తే అమ్మాయి కింకేమీ చెప్పించలేదు. చేసుకున్నా, మానినా, ఆపైన మీయిష్టం" అన్నాడు

మధ్యవర్తితో అత నిలా చెప్పాడట "లక్షణంగా వున్న పిల్లలు ఇట్టే చెల్లిపోతారు కాని, యిలాంటి వాళ్ళకు నాలుగు విద్యలూ నేర్పించ నక్కర లేదటండీ! అందం లేకపోయినా ఏవో యిన్ని విద్యలన్నా వచ్చునని ఎవరైనా మోజుపడి చేసుకుంటారు. అంతేగాని—ఆ పిల్లకు ఏ దడిగితే అదే రాదంటాడాయన. పెళ్ళికాక వుండిపోతారా ఏమిటి లెండి? కట్నం ఐదు వేలు యిస్తారేమో కనుక్కోండి. నలుపైతే నేం! మూతి వంకరా? ముక్కు వంకరా? కట్నం విషయంలో కానీయైనా తగ్గనని మాత్రం చెప్పండి. ఒప్పుకుంటారా సరేసరి! ఒప్పుకోరూ – మరీ మంచిది. ఈమాత్రం కట్నంతో అందమైన అమ్మాయే లక్షణంగా వస్తుంది."

మధ్యవర్తి చెప్పిన సమాచారం విని నాన్న గుండెలు బాదుకున్నాడు. "నీకో నమస్కారం, నీ సంబంధానికో నమస్కారం బాబూ?" అంటూ ఆ సంబంధానికి అప్పుడే స్వస్తి వాచకం పలికేడు. అంతకుముందు రెండువేలల్లో వున్నవాళ్లు తనని చూడగానే రేటు ఐదువేలవరకూ పెంచారు. తన మనస్సు అభిమానంతో కుతకుతలాడిపోయింది! ఆవేదనతో కుమిలిపోయింది తను! నల్లగావుండటమేనా తను చేసిన దోషం! ఆడపిల్లలను కన్నవాళ్లకీ కట్నాలిచ్చుకోకతప్పదు. అందులోనూ తను కాస్త నల్లగా వున్నందుకు తగిన పరిహారం చెల్లించుకోవాల్సిందే!

ఇలానే మరికొంతమంది అడిగినకట్నాలు నాన్నకు అందుబాటులో లేక, వచ్చినవాళ్లు వచ్చినట్టే తిరిగి వెళ్ళటం జరిగింది. తను అభిమానాన్ని చంపుకుని ఎన్నిసార్లు అవమానాలను సహిస్తున్నా ఫలితం శూన్యం! తల్లికి, తండ్రికి, తన పెళ్ళి ఒక సమస్యగా తయారయింది. ఎంత పాడుబ్రతుకు తనది!

తన మనస్సులో నిత్యమూ ఏదో అంపశయ్య! తను ఎన్నాళ్ళిలా అవమానాలు భరిస్తూ కూర్చోవటం!! తనకీ పెళ్లి లేకపోతేనేం? అమాటే నాన్నతో మెల్లిగా చెప్పింది. "ఎందుకొచ్చిన తాపత్రయం నాన్నా ఇదంతా ఏదో స్కూల్ ఫైనల్ వరకూ చెప్పించావు. ఆకాస్త ట్రెయినింగ్ కూడా చెప్పించావా, నా బ్రతుకు తెరువు నేను చూసుకోలేకపోను!"

నాన్న నవ్వాడు "పిచ్చిపిల్లా! ఎంత చదివినా, ఏం చేసినా ఆడదానికి పెళ్లి ముఖ్యం. ఆ పెళ్లే కాకపోతే ఇటు నీకూ, అటు నాకు కూడా తలవంపులు తప్పవు. ఇంతకీ కట్న…

ఘడియ దగ్గరపడాలి. ఈలోపున మనమెన్ని ప్రయత్నాలు చేసినా ఒకటే" అని నిట్టూర్చాడు. పైకి గంభీరంగా వున్నా నాన్న మనస్సులో ఎంత తుఫాను చెలరేగుతున్నదో తను స్పష్టంగా చూడగలిగింది. తనేం చేయగలదు?... కన్నీళ్లు విడవడం తప్ప.

ఆడవాళ్ళ మనస్సును ఆడవాళ్ళే గాయపరచాలని చూస్తారు. చిత్రం! ఎదురింటావిడ అమ్మతో అంది ఎంతో గర్వంగా "ఏమిటమ్మా! ఇన్నాళ్ళబట్టి చూస్తున్నాను మీ అమ్మాయికి సంబంధమే కుదరదేం? మీ అమ్మాయికంటె రెండేళ్ళు చిన్నది మా పిల్ల చూశావూ వదినా? దాన్ని ఎవరు చూస్తే వాళ్ళే 'మేం చేసుకుంటాం, మేం చేసుకుంటాం!' అంటూ ఒకటే ఎగబడిపోవటం! వాళ్ళకు నచ్చితేమాత్రం మనకు నచ్చాలా అక్కర్లేదా చెప్పు! మొన్న వచ్చింది చూశావ్! ఆ సంబంధం అన్ని విధాలా బాగున్నట్టుంది! శ్రావణమాసంలో ముహూర్తాలు పెట్టుకుందామని చూస్తున్నాం."

తన హృదయం బ్రద్దలైంది తను బాగుండదని ఆమె వెక్కిరిస్తున్నది తనకు చావైనా రాకూడదూ! తన మనస్సు పూర్తిగా వికలమైపోయింది. అమ్మదగ్గరకు వెళ్ళి వెక్కి వెక్కి ఏడ్చింది.

"నాకీ పెళ్ళివద్దూ, ఏమీ వద్దూ నన్నింట్లోనే వుండనియ్యమ్మా" అంది వెక్కుతూ.

"పిచ్చితల్లీ! ఆడవాళ్లం మనం ఎన్ని అవమానాలైనా భరించాలి!" అని తల్లి తన తల నిమిరింది.

ఆడదై పుట్టడమే దురదృష్టం. అందులో నల్లగా పుట్టడం మరీను!...

అమ్మ నిజాన్ని ఎంత స్పష్టంగా చెప్పింది! ఆడదానికి పుట్టినదగ్గరనుండీ అవమానాలే!

ఆడపిల్ల పుట్టిందనగానే అందరి ముఖాల్లోనూ కళలు తప్పిపోతాయి. ఏదో పిడుగు పడ్డట్టు గదంతా నిశ్శబ్దమైపోతుంది. ఎవరి నోటా మాటే వుండదు. కాస్సేపటికి తెప్పరిల్లి "ఏదో పిల్లలే తల్లీ పిల్లా క్షేమంగా వున్నారంతే చాలు" అంటూ తమ కలవరపాటు కప్పిపుచ్చుకుంటారు. అక్కడినుంచి ప్రతివిషయంలోను "ఆడదేగా" అన్న చులకనతో పెళ్ళాడువరకూ పెంచుకొస్తారు. వ్యక్తురాలైనదగ్గరనుంచి లోకమంతా ఆ పిల్లపై ఒక కన్నేసి వుంచుతారు. వీధిలోకి వెళితే తప్పు. వీధికేసి తొంగిచూస్తే తప్పు. ఆడదంటే అంత అవిశ్వాసం, అంత చులకన!

ఆ తర్వాత పెళ్లిచూపులు! అభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని చంపుకుని అందరి పరీక్షకూ నిలవాలి; ప్రతి ఆడదీ ఈ పరీక్షలో నెగ్గితీరాలి. లేకపోతే పరువు మర్యాదలు మంటలో కలిసిపోతాయి. వాళ్ళకు నచ్చకపోతే, యింకొకళ్ళదగ్గఱ తలవంచుకుని కూర్చోవాలి. నచ్చితే సరేసరి! మెళ్లో అతని చేత ఓ తాడు కట్టించేసుకుని, అతని వెంట పడాలి. ఇక అక్కడినుంచి అతను కొట్టితే పడాలి. తిట్టితే పడాలి ఇన్నీ అనుభవిస్తూ అతని కన్ని సదుపాయాలూ చేసి పెట్టి ఏడాదికో పిల్లని కనాలి. ఆడదానిది ఎంత నికృష్ట జీవితం!

అతని ఆయుస్సు గట్టిదైతే పసుపూ కుంకుమ కేలోటూ వుండదు. లేదా - కడుపు తరుక్కుపోయే శోకంలో మునిగే ఆ విధవను లోకం 'నీకు అవమానం చేయాలి. రా రా' మ్మంటూ కఠినంగా ఆజ్ఞాపిస్తుంది, ఏ జాలీ లేకుండా ఆ ఆజ్ఞను దాటలేక తల వంచుకుని ఆ అవమానం భరిస్తుంది. పెద్ద తతంగం చేసి నుదుట కుంకుమ చెరిపి, గాజులు పగులగొట్టి, మంగళసూత్రాలు తీయించి - రామ, రామ! ఎంత పరాభవం! ఆడదానికి అడుగడుగునా అవమానాలు తప్పవ్!

ఆమె గజగజ వణికింది. ఆమెకు తెలియకుండానే ఆమెకళ్ళు నీళ్లతో నిండిపోయాయి.

ఈరోజు సంబంధమైనా నిశ్చయమైతే ఎంత బాగుండును అతనెంతో అభ్యుదయ భావాలు కలవాడట. కట్నం కానీ అక్కర లేదట!

తనలో సహనం యింకిపోతోంది. తను ఇంక ఈ అవమానాలు సహించలేదు. "ఏంచేస్తున్నావే, వాళ్లు నీకోసం చూస్తున్నారు. పద, పద" అంటూ తల్లి వచ్చేసరికి ఆమె త్రుళ్ళిపడ్డది. ఆలోచనల్లోంచి తెప్పరిల్లి తల్లికి తెలియకుండా కన్నీళ్లు తుడుచుకుంది. ఆమెలో తొణికిసలాడుతున్న ముగ్ధసౌందర్యాన్ని చూసి "నా కన్నతల్లిని అందగత్తె కాదని ఎవరనగలరు?" అనుకుంది తల్లి దిగ్భ్రమతో ఆమె మెల్లిగా లేచి తల్లిని అనుసరించింది, భారంగా అడుగులు వేస్తూ.

క్రింద పరిచివున్న తివాసీమీద చదికిలబడింది కాని ఆమెలో ఎక్కడా చైతన్యం లేదు.

తనకిది అంతిమపరీక్ష! దీంతో తనజీవితం అటో, యిటో తేలిపోవాలి - అదే ఆమె ఆలోచిస్తున్నది.

చటుక్కున తల పైకెత్తిచూసింది అతని చూపులు సూటిగా ఆమె కళ్ళను గుచ్చినాయ్. ఆమె గజగజా వణికింది ఇతనికి తను నచ్చకపోతే ... ఆమె కళ్ళలో నీళ్ళు సుడ్లు తిరుగుతున్నాయి

"ఇంక లోపలికి పదమ్మా" అనగానే ఒక్క అంగలో గది చేరుకుని మంచంమీద విరుచుకు పడిపోయిందామె. దిండులో తల దూర్చి గుండెలు పగిలేట్టు ఏడ్చిఏడ్చి ఒక నిర్ధారణచేసుకుందామె.

* * *

అతను ఆమె అందాన్ని చూడగలిగేడు. ఆమె తన జీవితంలో నవ్యశోభను సృష్టించగలదనుకున్నాడతను. ఆమె కళ్లు రెండూ పైకెత్తి చూసినప్పుడు ఆ కళ్ళలో కన్నీటికాంతి ... ఆమె వదనం ఎంత దీనంగా వుంది!

అతను ఆలోచనలో పడ్డాడు.

తనకో ప్రాణస్నేహితుడుండేవాడు. ఇప్పటికీ వున్నాడు - అయితే యిప్పుడతను ఆత్మసాక్షాత్కారం చేసుకుంటున్న సన్యాసి.

అతను సన్యాసి కావటం చిత్రంగా జరిగింది. అతనికి పెళ్లిజరిగి ఏడాది మించదు. పెళ్లిచూపులు చూసి వచ్చిం తర్వాత అతనెంత హుషారుగా వున్నాడని! "నిజంగా ఆ పిల్ల భూలోకానికి దిగివచ్చిన అప్సరసేనంటే నమ్ము. నీవే చూస్తువు గానిలే" అని తనతో చెప్పి ఎంతో పొంగిపోయాడు. పెళ్ళికి తప్పకుండా రమ్మని తన నెంతో బలవంత పెట్టాడు కాని తనకు వీలు చిక్కనే లేదు. కాని పెళ్లికి వెళ్లివచ్చినవాళ్ళవల్ల అతని మాటల్లో అతిశయోక్తి ఏమీ లేదని తెలిసింది.

కొన్ని రోజుల తర్వాత తను మళ్లీ స్నేహితుని కలుసుకున్నాడు. "ఏరా! నీ పెళ్ళికి రాలేకపోయాను. పోనీ, ఇప్పుడు చూపించు నీ భార్యని!" అన్నాడు, స్నేహితునితో చనువుగా.

"ఆవిడా...ఆవిడ పోయింది!" అంటూ బావురుమన్నాడు స్నేహితుని చూసి తను నిర్ఘాంతపోయాడు. తనకు చేతనైనట్టు అతన్నోదార్చాడు.

అతను కొంతసేపటికి తేరుకుని తనతో యిలా చెప్పాడు "ఆమె ఎంతో అందకత్తె. ఆమెను పెళ్ళిచేసుకోగల్గడం నా అదృష్టమనుకున్నాను. కాని అది ఆమెకు దురదృష్టహేతువవుతుందని గాని, ఆమె జీవితాన్నే బలికొంటుందని కాని నాకు కొంచమైనా అనుమానం తట్టలేదు మా పెళ్ళి ఎంతో వైభవంగా జరిగింది మరుచటిరోజు పెళ్లికూతురు బావిలోదూకి ఆత్మహత్య చేసుకుంది -

"నా మనస్సు ఎన్నివ్రక్కలయ్యిందో మాటలతో చెప్పలేను! ఆమె ఆత్మహత్యకు కారణం తెలుసుకునేంతవరకూ నాకు నిద్ర పట్టలేదు. చివరకెల్లాగైతే నేం తెలుసుకోగల్గాను! ఆమెకు ఓదూరపుబంధువుండేది. ఆవిడకు భర్త వదిలిపోయినఆస్తి, ఒకకొడుకు తప్ప నా అన్నవా రెవ్వరూ లేరు. ఒకే వూరిలో వుండటంమూలాన వాళ్లు ఆమె యింటికి తరుచు వస్తూపోతూ వుండేవారు. ఆమె తనకంటే పెదయిన ఆవిడ కొడుకుతో కలిసి ఆడుకునేది అప్పటి కామె తండ్రి అంత ధనవంతుడు కాదు. చిన్ననాటి స్నేహం పెద్దయ్యేసరికి ప్రేమగా మారింది. ఆ ప్రేమకు అంకురార్పణ కావిం

★ కలిసిరాని కన్నీరు ★

చింకికూడా ఆమె తండ్రే. ఆమె పసితనాన్నించి అతను అంటుండేవాడు ఆవిడతో; 'నా కూతుర్ని నీ కోడలుగా చేసుకోవమ్మా' అని ఆవిడకూడా అదే అభిప్రాయంలో వుండేది. సరిగ్గా ఏడాదిక్రితం పరిస్థితులు తారుమారయ్యాయ్! ఆవిడ ఆస్తంతా అనుకోని చిక్కుల్లో పడి హారతి కర్పూరంలా హరించిపోయింది. దాంతో ఆవిడ మనోవ్యాధితో మంచమెక్కి, కొడుకును దిక్కులేనివాణ్నిగా చేసి ఈలోకాన్ని వదిలి పెట్టింది.

"ఆమె తండ్రి హఠాత్తుగా ఆస్తిపరుడయ్యాడు. ఆశలు పెంచుకుంటూ వచ్చిన అతన్ని అవమానించి పంపాడు. 'నిలువ నీడ లేనివాడివి నీకు కట్టబెట్టి నా కూతురికి అన్యాయం చేయమంటావా? బంగారం వంటిపిల్లను నీకు ధారపోసి దాని బ్రతుకు నాశనం చేయమంటావా!' అనడిగాడు.

"ఆమెతల్లి కాళ్లమీదపడి ఏడ్చింది. కాని తల్లిమాత్రం ఏంచేయగలదు? ఆడది! తండ్రి సంబంధాలు చూశాడు. చివరికి నాతో ఆమె పెళ్లి ఖాయమైంది. ఆమె హృదయం పగిలింది!

"ఆమె తల్లి కాళ్ళమీద పడి ఏడ్చింది. కాని తల్లిమాత్రం ఏం చేయగలదు? ఆడది! తండ్రి సంబంధాలు చూశాడు. చివరికి నాతో ఆమె పెళ్లి జరిగిపోయింది. పెళ్లి జరిగిన మర్నాడు సమయం చూసుకుని బావిలో దూకి ఆమె ప్రాణత్యాగం చేసుకుంది.

"పెళ్లిచూపులకు వెళ్ళినప్పుడు ఆమె అందాన్ని మాత్రమే చూసి మురిసిపోయాను గాని ఆమె ముఖం కళ కాంతులు తప్పి దీనంగా వుండటం నేను గమనించనేలేకపోయాను. ఇప్పుడాలోచించుకుంటే ఆమె నాకేసి ఎంత దీనంగా చూసిందో కళ్ళకు కట్టినట్లు కన్పిస్తోంది- ఇప్పుడేమనుకుంటే ఏం లాభం! నిష్కారణంగా యిద్దరి జీవితాలను బలిగొన్నాను. "ఏం చేస్తే పోతుంది నా పాపం" అంటూ చిన్నపిల్లాడిలా ఏడ్చాడు తన స్నేహితుడు.

స్నేహితుడి కథ జ్ఞాపకం వచ్చేసరికి అతనికి గుండె బరువెక్కింది. కనురెప్పలు తడిసినాయ్.

ఆమె ఎంత దీనంగా చూసింది! అందమైన ఆ కళ్ళలో కన్నీటి బిందువులు! ఆమె ప్రేమను కాదని తండ్రి వేరే సంబంధం కట్టబెట్టాలని చూస్తున్నాడు కాబోలు. ఆమె తనను ఎంతో దీనంగా యాచిస్తున్నట్టు కనిపించింది. ఏమైనా తనామె ప్రణయజీవితాని కడ్డురాకూడదు!

అతను దీర్ఘంగా ఆలోచించి "నేను నీ పెళ్ళి కంగీకరించనలే"నంటూ ఆమె తండ్రికి లేఖ వ్రాశాడు. ఆ వుత్తరంలోని సంగతి ఆమెమనస్సుకెంత హాయినిస్తుందో వూహించుకుని అతనెంతో తృప్తిపొందాడు. ఉత్తరం పోస్టులోవేసి అతను తేలికపడిన హృదయంతో హాయిగా నిద్రపోయాడు.

పోస్టుమేన్ ఇచ్చిన ఆ వుత్తరాన్ని ఆశతో అందుకున్నాడామెతండ్రి. కవరు చించాడు. నిరాశతో కూలబడిపోయాడు.

ఆమెతండ్రినిచూసి అంతా గ్రహించుకుంది. ఆమె గంభీరవదనంలో ఏ మార్పూ లేదు. గదిలోనికి వెళ్లి కృష్ణవిగ్రహంముందు మెల్లగా మోకరిల్లింది.

* * *

ఆమె ఆత్మహత్య చేసుకున్నదన్న వార్త విని అతను నిర్ఘాంతపోయాడు. ఆమె ప్రియుడామెను నమ్మించి మోసం చేశాడేమో! ఇంతకూ ఆమెను తను రక్షించలేకపోయాడు. పరిపరి విధాల ఆలోచించుకుని అతనెంతో బాధపడ్డాడు—

అంతేగాని ఆమె కన్నీటిబిందువుల్లోని అర్థం, ఆమె ఆత్మహత్యలోని ఆంతర్యం అతనికెలా అర్థమవుతుంది?

ఆమె కన్నీటిబిందువులు అతనికి వేరే అర్థాన్ని చెప్పాయి. ఆ అర్థమే ఆమె జీవితాన్ని బలిగొన్నది. కలిసిరాని కన్నీరు!

★



40 Persons are awarded prizes in our Competition No 47.—1st prize 11, 3rd prize 18 and 4th prize 11 persons. Full particulars are sent against 0—4—0 annas stamps.

గెలవండి 25,000 గెలవండి

రిజిష్టర్డు నెం. 628.

పోటి నెం. 49.

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును. ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500. మూడవ బహుమతి మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును.

RAISING COMPETITIONS

KEY S. NO. 47 = 115 TO 130 = 490

124	129	117	120
119	118	130	123
122	115	127	126
125	128	116	121

We hereby certify that the above is the solution in original deposited with us by Raising Competitions No 47 on 24/8/55 in a sealed cover which was opened in our presence today and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.

ఆఖరు తేది 12-10-55 ఫలితములు 27-10-55

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/; 14 ఎంట్రీలకు రు. 10/-.

534

పూర్తి చేయవలసిన విధానము :—ఈ చదరములో 126 నుండి 141 వరకు గల అంకెలు నిలువునా అయినాలూ అడ్డముగా ఎటు కూడినా 534 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకసారే వాడాలి. సాదా కాగితముమీద ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తమ పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారమునకు జతపరుచు కూపనులో సొమ్ము పంపువారు తమ పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను. "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటిలో మేనేజరు తీర్మానము ఆఖరు, కట్టుబడ్డమైనది. 0-4-0 స్టాంపులు పంపినచో పోస్టులో ఫలితములలిస్టు పంపబడును. మా ప్రత్యేకసూచన్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 49, 28, (3) Chandavaraya Gramani St., MADRAS-21.